# బీఆర్‌ఎస్వీని బలోపేతం చేయాలి

**జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

చేర్యాల, జనవరి 2: బీఆర్‌ఎస్వీని మరింత బలోపేతం చేసేందుకు విద్యార్థి నాయకులు కృషి చేయాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. బీఆర్‌ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకల పర్వతాలు యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన బీఆర్‌ఎస్వీ నూతన సంవత్సర క్యాలెండర్‌ను జనగామలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో విద్యారంగంలో ఎన్నో మార్పులు వచ్చాయని, అర్హత కలిగిన విద్యార్థులకు ప్రభుత్వ రంగంతోపాటు ప్రైవేటు సెక్టార్లలో వేలాది ఉద్యోగాలు వచ్చాయన్నారు. రానున్న రోజుల్లో బీఆర్‌ఎస్వీ రాష్ట్రంలో కీలకపాత్ర పోషించాల్సి ఉందని, ఇప్పటినుంచే విద్యార్థి సంఘాన్ని బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వం చేపట్టే విద్యారంగ వ్యతిరేక కార్యక్రమాలపై పార్టీ ఆదేశిస్తే ఎక్కడికక్కడ ఉద్యమాలు నిర్మించాల్సి ఉంటుందన్నారు.

**చేర్యాల, కొమురవెల్లి నేతలతో సమావేశం**

ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేర్యాల పట్టణంలో చేర్యాల పట్టణ మున్సిపల్ కౌన్సిలర్లతోపాటు ముఖ్య నాయకులు,కొమురవెల్లి మండల నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు, ముస్త్యాల బాల్‌నర్సయ్యతో ఎమ్మెల్యే ప్రత్యేకంగా చర్చించారు. కొమురవెల్లి జడ్పీటీసీ సిలువేరు సిద్దప్ప, మండల అధ్యక్షుడు గీస భిక్షపతి, నాయకులు తలారీ కిషన్, సర్పంచ్ సద్ది కృష్ణారెడ్డిలతో మల్లన్న జాతర, స్వామి వారి కల్యాణోత్సవ ఏర్పాట్లపై, అధికారుల తీరు, తదితర అంశాలపై చర్చించారు. ఎంపీపీ వుల్లంపల్లి కరుణాకర్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు పెడుతల ఎల్లారెడ్డి, ఎంపీటీసీ ఫోరం రాష్ట్ర కార్యదర్శి గదరాజు యాదగిరి, వైస్ చైర్మన్ నిమ్మ రాజీవ్‌రెడ్డి, కౌన్సిలర్లు మంగోలు చంటి, పచ్చిమడ్ల సతీశ్, నాయకులు అంకుగారి శ్రీధర్‌రెడ్డి, శివగారి అంజయ్య, కొంగరి గిరిధర్, వడ్లకొండ శ్రీనివాస్, బండమీది కర్ణాకర్, ముచ్చెంతుల చుక్కారెడ్డి, ఎక్బాల్, యాట యాదగిరి తదితరులున్నారు.

## సిద్దిపేట డిగ్రీ కళాశాలకు న్యాక్ గుర్తింపు



ఎమ్మెల్యే హరీశ్‌రావుకు పుష్పగుచ్ఛం ఇస్తున్న అధ్యాపకులు

సిద్దిపేట టౌన్, జనవరి 2: సిద్దిపేట పభుత్వ డిగ్రీ కళాశాల రాష్ట్రంలోనే న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ పొందిన రెండో కళాశాలగా ఆవిర్భవించడంపై సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు కళాశాల అధ్యాపకులు సోమవారం ఎమ్మెల్యే కాంపు కార్యాలయంలో హరీశ్‌రావును కలిశారు. ఈ సందర్భంగా కళాశాల న్యాక్ ఏ ప్లస్ గ్రేడ్ గుర్తుంపు సాధించినందుకు అధ్యాపకులు, విద్యార్థులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రసాద్, అధ్యాపకులు గోపాల సుదర్శనం, అయోధ్యరెడ్డి, మధుసూదన్ తదితరులు ఉన్నారు.

**హరీశ్‌రావుకు అయోధ్య అక్షింతలు**

సిద్దిపేట, జనవరి 2: ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్య రామయ్య అక్షింతలను అభయాంజనేయ స్వామి దేవాలయంలో పూజలు చేశారు. అనంతరం మహాశక్తి, నగర్ అభయాంజనేయస్వామి ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు మంగళవారం సిద్దిపేటలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే హరీశ్‌రావుకు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, భూసాని శ్రీనివాస్, అలయ పూజారి మల్లికార్జున శర్మ, రాంచంద్రం, ప్రశాంత్,సుదర్శన్, ప్రభు, కృష్ణారెడ్డి, నరేందర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, కోట ప్రభు తదితరులున్నారు.

## అభివృద్ధిలో భాగస్వాములు కావాలి



అధికారులకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

మెదక్, జనవరి 2 (నమస్తే తెలంగాణ): ఉద్యోగులు జిల్లా అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నరేందర్ ఆధ్వర్యంలో కలెక్టర్, అదనపు కలెక్టర్లు రమేశ్, వెంకటేశ్వర్లు, డీఆర్వో పద్మశ్రీ, అదనపు ఎస్పీ మహేందర్‌ను కలిసి పుల మొక్కలను అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మినికి రాజ్‌కుమార్, మాజీ అధ్యక్షుడు శ్యామ్ రావు, జిల్లా కోశాధికారి బట్టి రమేశ్, ఉపాధ్యక్షులు మంగ మనోహర్, ఇక్బాల్ బాషా, ఫజలుద్దీన్, సంయుక్త కార్యదర్శి శంకర్, రాధ, కార్యనిర్వహణ కార్యదర్శి చిరంజీవాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

**అర్హులందరికీ సంక్షేమ పథకాలు**

మెదక్ అర్బన్, జనవరి 2: ప్రజాపాలన కార్యక్రమంలో అన్ని రకాల దరఖాస్తులను స్వీకరించాలని మెదక్ కలెక్టర్ రాజర్షిషా అధికారులకు ఆదేశించారు. మంగళవారం హవేళీఘనపూర్ మండలం, బ్యాతోల్ గ్రామంలోని రైతువేదికలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన సభను పరిశీలించారు. లబ్ధిదారులందరికీ పథకాలు వర్తించేలా అన్ని దరఖాస్తులు తీసుకోవాలన్నారు. మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. దరఖాస్తుదారునికి తప్పనిసరిగా రశీదు అందించాలని అధికారులకు ఆదేశించారు.

## రెగ్యులరైజ్‌లో ముడుపులు అవాస్తవం

మెదక్ మున్సిపాలిటీ, జనవరి 2: రాష్ట్రంలో డిగ్రీ కళాశాలల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్ లెక్చరర్ల రెగ్యులరైజ్ విషయంలో వస్తున్న ఆరోపణలు అవాస్తమని డిగ్రీ కాంట్రాక్ట్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వినోద్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్మయి మంగళవారం ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. కాంట్రాక్ట్ లెక్చరర్ల క్రమబద్ధీకరణలో ఉన్నతాధికారుకు ముడుపులు ఇచ్చారని విషప్రచారం చేయడం తగదన్నారు. రాష్ట్రంలో 61 మంది డిగ్రీ లెక్చరర్లు భారీగా ముడుపులు ఇచ్చారని ఎలాంటి ఆధారం లేకుండా ఆరోపణలు చేయడం వారి అవివేకానికి నిదర్శమన్నారు. రెగ్యులరైజ్ తప్పుడు ప్రక్రియలో జరిగినట్లు రుజువు చేస్తే మా రెగ్యులరైజ్‌తోపాటు కాంట్రాక్ట్ ఉద్యోగాలకు సైతం రాజీనామా చేస్తామన్నారు. తమపై ఎలాంటి ఆధారం లేకుండా ఆరోపణలు చేస్తున్న వారిపై పరువునష్టం దావా వేస్తామని హెచ్చరించారు.

## దత్తగిరి ఆశ్రమం ప్రకృతి అందాలకు నిలయం

ఝురాసంగం, జనవరి 2: ఝురాసంగం మండల పరిధిలోని బర్దిపూర్‌లోని దత్తగిరి మహారాజ్ ఆశ్రమం ప్రకృతి అందాలకు, ఆధ్యాత్మిక ప్రశాంతతకు నిలయమని ప్రముఖ శాస్త్రవేత్త పైడి ఎల్లారెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఆశ్రమాన్ని సందర్శించారు. వారికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం పలు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆశ్రమ పీఠాధిపతులు అవధూతగిరి మహరాజ్, సిద్ధేశ్వరానందగిరి మహరాజ్‌లు పూలమాల శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# పేదలకు సంక్షేమ ఫలాలు అందాలి

**నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి**



నర్సాపూర్: జక్కపల్లిలో ప్రజల నుందరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి

నర్సాపూర్, జనవరి 2: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలు ప్రతి పేదవారికి అందాలని ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిప్పల్‌తుర్తి, జక్కపల్లి గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శ్యామలాలక్ష్మణ్‌గౌడ్, శ్రీనివాస్‌వెంకటలక్ష్మి, ఎంపీడీవో మార్టిన్‌లూథర్, తహసీల్దార్ కమలాద్రి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు చంద్రశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

**ఆరు గ్యారంటీలను అమలుచేయాలి**

కౌడిపల్లి, జనవరి 2: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను క్షేత్రస్థాయిలో అమలు చేసి ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని మూట్రాజ్ పల్లి, మమ్మద్‌నగర్, మనంతాయపల్లితండా, మర్రిచెట్టు తండా గ్రామాల్లో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డీఈవో రాధాకిషన్, జడ్పీటీసీ కవితాఅమర్ సింగ్, ఎంపీపీ రాజునాయక్, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ ఆంజనేయులు, డిప్యూటీ తహసీల్దార్ తారాబాయి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు గుంజరి ప్రవీణ్‌కుమార్, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

# ‘మల్లన్న’ కల్యాణాన్ని విజయవంతం చేయాలి



అధికారులకు సూచనలు చేస్తున్న సిద్దిపేట కలెక్టర్

చేర్యాల, జనవరి 2: కొమురవెల్లి మల్లికార్జున స్వామి కల్యాణాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ కోరారు. మంగళవారం కొమురవెల్లి మల్లన్న క్షేత్రంలో ఆయన పర్యటించారు. మల్లన్న ఆలయం పక్కన నూతనంగా నిర్మిస్తున్న క్యూలైన్ కాంప్లెక్స్ భవన నిర్మాణ పనులు నత్తనడకన సాగుతుండడంతో అసహనం వ్యక్తం చేశారు. తాత్కాలిక పద్ధతిలో కర్రలతో క్యూలైన్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆలయ పరిసరాల్లో బెల్ట్ షాపులను మూసివేయాలని ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌మూర్తికి ఆదేశించారు. వీవీఐపీలు, భక్తులు కూర్చునేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆర్టీసీ, వైద్య, విద్యుత్, తదితర శాఖల అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. అదనపు డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్‌రావు, ఏసీపీ సతీశ్, ఆలయ ఈవో బాలాజీ, జడ్పీటీసీ సిలువేరు సిద్దప్ప, చేర్యాల సీఐ సత్యనారాయణరెడ్డి, ఎస్పీ ఇన్‌స్పెక్టర్ రఘుపతిరెడ్డి, ఎస్‌ఐ నాగరాజు, ఏఈవో వైరాగ్యం అంజయ్య, ఆయా శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నూతనోత్సాహం



కమిషనరేట్‌లో కేక్ కట్ చేస్తున్న అదనపు డీసీపీ అడ్మిన్ అందె శ్రీనివాసరావు

సిద్దిపేట అర్బన్, జనవరి 2: పోలీస్ కమిషనరేట్‌లో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు అడిషనల్ డీసీపీ అడ్మిన్ అందె శ్రీనివాసరావు కేక్ కట్ చేసి పోలీస్ అధికారులకు, సిబ్బందికి, పోలీస్ కుటుంబ సభ్యులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏసీపీలు రమేశ్, సతీశ్, సురేందర్‌రెడ్డి, ప్రసన్నకుమార్, సీఐలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గురుకులాల్లో ప్రవేశాలు

సిద్దిపేట అర్బన్, జనవరి 2: ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకుల విద్యాలయాల్లో చేరేందుకు ప్రవేశ పరీక్ష దరఖాస్తులకు సంబంధించి గోడ పత్రికను మంగళవారం సిద్దిపేట కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి ఆవిష్కరించారు. అన్ని గురుకులాల్లో 5వ తరగతి ప్రవేశానికి ఉమ్మడి ప్రవేశ పరీక్ష ఉంటుందని, ఆసక్తిగల విద్యార్థులు జనవరి 6వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఫిబ్రవరి 11న పరీక్ష ఉంటుందని తెలిపారు.

## ఉత్తమ సేవలకు పురస్కారం

సిద్దిపేట అర్బన్, జనవరి 2: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉత్తమ సేవా పథకాల్లో సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో ఒక పోలీస్ అధికారికి ఉత్తమ సేవా పథకంతోపాటు మరో నలుగురు పోలీస్ అధికారులు, సిబ్బందికి సేవా పథకాలు వచ్చాయి. సీసీఆర్‌బీ ఏసీపీ చంద్రశేఖర్ పంతులకు ఉత్తమ సేవా పథకం, ఎ.హనుమంతరెడ్డి(సీఎస్‌బీ, ఏఎస్‌ఐ), యూ.నాగేశ్వర్‌రావు(ఏఎస్‌ఐ, ములుగు), ఎన్.తి రుపతిరెడ్డి(హెడ్ కానిస్టేబుల్, త్రీటౌన్ సిద్దిపేట), ఎన్.వెంకట్‌రెడ్డి(గజ్వేల్ ట్రాఫిక్ కానిస్టేబుల్)లకు సేవా పథకాలు వరించాయి.

**మెదక్‌లో..**

మెదక్ అర్బన్, జనవరి 2: పోలీసు సేవా పథకాల్లో భాగంగా తూప్రాన్ పరిధిలో బి.మల్లప్ప(ఏఎస్‌ఐ 1048), ఎం.అశోక్(ఏఆర్ ఎస్సై 6816 ఏఆర్ హెడ్ క్వార్టర్స్, మెదక్), అల్లాదుర్గ్ పరిధిలో రవీందర్(హెచ్‌సీ 1247), సి.అశోక్(ఏఆర్‌హెచ్‌సీ 1732 హెడ్ క్వార్టర్స్, మెదక్), ఎండీ.షహేద్‌అలీ(ఏఆర్‌హెచ్‌సీ 1786, ఏఆర్ హెడ్ క్వార్టర్స్ మెదక్), దాది పోచయ్య(హెచ్‌సీ 2273 నర్సింగ్ పీఎస్ రామాయంపేట సర్కిల్, తూప్రాన్ డివిజన్ మెదక్), ఎండీ ఫసీయుద్దీన్(ఏఆర్ హెచ్‌సీ 355, ఏఆర్ హెడ్ క్వార్టర్స్)లకు సేవా పతకాలు వరించాయి.

**సంగారెడ్డిలో..**

సంగారెడ్డి, జనవరి 2: ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి జితేందర్ ఈ సంవత్సరం సేవా పథకాలకు ఎంపికైన పోలీసుల పేర్లను మంగళవారం వెల్లడించారు. జిల్లాలో ఇద్దరు ఎస్‌ఐలు, ఇద్దరు ఏఎస్‌ఐలు, ముగ్గురు హెడ్ కానిస్టేబుళ్లు సేవా పథకాలకు ఎంపికయ్యారు. ఉత్తమ సేవా పథకాలకు రూ.30 వేలు నగదు పురస్కారం, సేవా పథకాలకు ఎంపికైన పోలీసులకు రూ.20 వేల నగదు అందజేయనున్నారు. డీఎస్బీ విభాగంలో ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న గుణుకుల యాదవరెడ్డి, ఐటీ కోర్ విభాగంలో పని చేస్తున్న హెడ్ కానిస్టేబుల్ ఈడీ సంజీవ్‌లకు సేవా పథకాలు అందజేయనున్నారు. సేవా పథకంలో వీఆర్‌లో ఉన్న ఎస్‌ఐ అభిమాన్‌సింగ్, పటాన్‌చెరులో పని చేస్తున్న ఏఎస్‌ఐలు జగదీశ్, డీసీఆర్‌బీలో పని చేస్తున్న వేణుగోపాల్, జహీరాబాద్ రూరల్ స్టేషన్‌లో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ శివకుమార్, డీఎస్‌బీలో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రమేశ్‌కు ప్రభుత్వం ప్రకటించిన సేవా పురస్కారాలు త్వరలో అందజేస్తామని తెలిపారు.

## కేసుల పరిష్కారంలో 13వ ర్యాంక్

సిద్దిపేట టౌన్, జనవరి 2: అందరూ బాగా పనిచేసి న్యాయ వ్యవస్థకు మంచి పేరు తేవాలని సిద్దిపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి రఘురామ్ ఆకాంక్షించారు. జిల్లా న్యాయ సేవధికార సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి నూతన సంవత్సర వేడుకలు కోర్టు సమావేశ మందిరంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రఘురామ్ మాట్లాడుతూ.. మూడు రోజుల క్రితం జరిగిన జాతీయ లోక్ అదాలత్‌లో రికార్డ్ స్థాయిలో 8,578 కేసులు పరిష్కరించామని, కేసుల పరిష్కరించడంలో సిద్దిపేట కోర్టు రాష్ట్రంలో13 ర్యాంక్‌ను కైవసం చేసుకోవడం సంతోషకరమన్నారు. అదనపు జిల్లా జడ్జి మురళీమోహన్, జడ్జిలు స్వాతిరెడ్డి, మిలింద్‌కాంబ్లీ, చందన, ప్రియాంక, తదితరులు పాల్గొన్నారు.